# న్యాయం కూడా... బజార్లో అంగడి సరకుగా మారిందా ? !

గౌరవనీయులైన తెలంగాణ హైకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులకు నమస్కారం మహాశయులారా ! భ్రష్టుపట్టిన మొత్తం వ్యవస్థలలో ఒక న్యాయవ్యవస్థకు మాత్రమే ఇంకా ప్రజలలో ఓ రకమైన గౌరవం, నమ్మకం ఉన్నాయి. రాజకీయ నాయకుల నందు 80% అవినీతి, ప్రభుత్వ ఉద్యోగులలో 90% అవినీతి ఉండగా న్యాయ వ్యవస్థలో కేవలం 30% మాత్రమే అవినీతి ఉంది. ఈ 30% పెరగకుండా మరింత తగ్గాలని నాలాంటి వారెందరో ఆశిస్తున్నారు. ఇక అసలు విషయానికి వస్తే 30 సం॥ల నుండి జర్నలిస్టుగా, రైటర్‌గా కొనసాగుతున్న నేను ఓ పవిత్రమైన ఆశయంతో ఇటు యువతకు, అటు రైతులకు చేయూతనివ్వడానికి 6 సం॥ల క్రిందట 2017లో కేంద్ర ప్రభుత్వం అనుమతితో **"ముద్ర అగ్రికల్చర్ & స్కిల్ డెవలప్‌మెంట్ మల్టీ స్టేట్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్"** ను స్థాపించాను.

రెండు తెలుగు రాష్ట్రాలలో 300కు పైగా బ్రాంచ్‌లు ఏర్పడి 2000 మంది ఉద్యోగులు, లక్షకు పైగా సభ్యులు ఇందులో చేరారు. సొసైటీ 3 సం॥లు దేదీప్యమానంగా ఓ వెలుగు వెలిగింది. ఇందులో చేరిన ఉద్యోగులకు వెయ్యి మందికి పెళ్ళిళ్ళు అయినాయంటే దీని యొక్క స్థాయి ఏమిటో ఓ సారి అర్థం చేసుకోవచ్చు. ఉద్యోగాల కొరకు, ఋణాల కొరకు, పది మంది మంత్రులు, 20 మంది మంది ఎం.ఎల్.ఏ.లు, ఎం.పి.లు ఎం.ఎల్.సి.లు, సిఫార్స్ లేఖలు వ్రాసారు. సొసైటీ యొక్క దీర్ఘకాలిక భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 4వ సం॥లో కొంతమంది ఉద్యోగులలో ఉన్న అవినీతిని, నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ వచ్చాము. ఈ నేపథ్యంలో 5వ సం॥లో కొన్ని సమస్యలు వచ్చాయి. ముఖ్యంగా సొసైటీ ఏర్పడిన కొత్తలోనే రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్ ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల కుటుంబాలను ఆదుకుంటున్నానని మా దగ్గరకు విరాళం కోసం వచ్చాడు. ఈ విధమైన విరాళాలతోపాటు అనేక రకమైన విరాళాలు ఇంచుమించు 10 లక్షల వరకు అతనికి ఇవ్వడమైనది. పైగా 10 లక్షలు ఋణం రూపంలో తీసుకున్నాడు. ఇతడే మానవ హక్కుల కమీషన్ చైర్మన్ జస్టిస్ బి.చంద్రయ్య గారిని 2020లో పరిచయం చేసాడు. చంద్రయ్యగారితో పాటు అతని పాలకవర్గంలో పనిచేస్తున్న జుడీషియల్ మెంబర్ ఎన్.ఆనందరావు కూడా అదే సమయంలో పరిచయమయ్యారు. వీరిద్దరు మానవ హక్కుల కమీషన్ కార్యాలయ సెమినార్ భవనానికి రిపేరు చేయించుటకు 10 లక్షలు విరాళం కావాలని అడిగారు. ఇందుకు ప్రతిగా నేను సేవాభావంతో సేవలు అందించడానికి మానవహక్కుల కమీషన్ ప్రసార సభ్యునిగా నియమిస్తామని హామీ ఇచ్చి ఇందుకు ఓ పత్రం కూడా ధృవీకరణ పత్రం రూపంలో ఇచ్చారు. అయితే తీసుకున్న 10 లక్షల విరాళం ఆనందరావు, చంద్రయ్యలు సొంత అవసరాలకు వాడుకున్నారు. ఇందుకు నేను అభ్యంతరం వ్యక్తం చేసాను. ఈ నేపథ్యంలో చంద్రకుమార్ అతడు ఇవ్వవలసిన 20 లక్షలు ఎగ్గొట్టడానికి నా బలాలు, బలహీనతలు పూర్తిగా తెలుసుకొని, నిధులు దుర్వినియోగం చేసిన అవినీతి ఉద్యోగులను, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను కూడగట్టుకొని హీనాతి హీనంగా సభ్యతా సంస్కారం లేకుండా యూట్యూబుల నందు, వాట్సాప్‌ల నందు వ్యతిరేకంగా ప్రసారం చేపించాడు. ఇతనికి చంద్రయ్య, ఆనందరావులతో పాటు కోట్లాది రూపాయల సొమ్ము మెక్కిన కల్వకుర్తి ఎం.ఎల్.ఏ. జైపాల్ యాదవ్ చేయూత నిచ్చాడు. అవినీతి ఉద్యోగులు తరచూ కార్యాలయం ముందు ధర్నాలు చేస్తూ వచ్చారు.

ఈ ప్రముఖుల ఒత్తిడి మేరకు ఉద్యోగుల ధర్నాను, సోషల్ మీడియాలో వస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని బూచిగా చూపించి నల్లకుంట పోలీసులు 28.10.2021న కోర్టు నుంచి తీసుకు వచ్చిన సర్చ్ వారెంటు ద్వారా మా కార్యాలయంలోకి వచ్చి విలువైన డాక్యుమెంట్లు, కష్టమర్ల బాండ్లు సొసైటీ అంతర్గత సమాచారం, సొసైటీ

ఆడిట్ రిపోర్టులు, కంప్యూటర్ల హార్డ్ డిస్కులు, పాలకవర్గ సమావేశాల మినిట్స్ బుక్కులు ఇంకా చాలా విలువైన మెటీరియల్‌తో పాటు కోటి రూపాయల నగదును కూడా తీసుకెళ్ళారు. పంచనామా రిపోర్టులో కోటి రూపాయల నగదు గురించి పొందుపర్చలేదు. ఆ తరువాత కార్యాలయాన్ని సీజ్ చేసారు. మా బ్యాంకు అకౌంట్లు ఫ్రీజ్ చేసారు. సుమారు 4 నెలలు తూ తూ మంత్రంలాగా ఇన్వెస్టిగేషన్ జరిపి 2022 మార్చి నెలలో ఈ కేసును తెలంగాణ సి.ఐ.డి.కి అప్పగించారు. ఏడాదిన్నర కాలం అవుతున్నా ఈ కేసు గురించి ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయనందుకు వేలాది మంది ఉద్యోగులు, కష్టమర్ల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కార్యాలయాన్ని పున: ప్రారంభించుటకు 2022 డిసెంబర్ 8న హైకోర్టులో పిటీషన్ వేయడమైనది. ఇదే విధంగా అప్పట్లోనే 2021 నవంబర్‌లో నల్లకుంట, చిక్కడపల్లి పోలీసులు సంయుక్తంగా జరిపిన కుట్రలో భాగంగా బాగ్‌లింగంపల్లి నందలి నా సొంత ఫ్లాట్‌ను నేను, నా కుటుంబ సభ్యులతో లేనప్పుడు కబ్జా చేసి అందులోని 5 లక్షల నగదును, 100 కోట్ల విలువైన డాక్యుమెంట్లను దొంగిలించి అక్రమంగా పోలీసులే కె.నర్సింహ్మా అనే వ్యక్తిని కాపురం పెట్టించారు. హైకోర్టులో వేసిన పిటీషన్ కేసు నెం.డబ్ల్యుపి./44307/2022. ఈ పిటీషన్ విచారణలో భాగంగా మా న్యాయవాది సి.ఎం.ఆర్.వేలు (సెల్ : 9848010678) 4ఎ.సి.ఎం.ఎం. కోర్టులో ఈ కేసు ఫైలు అడుగుతుంటే కోర్టు సిబ్బంది మా దగ్గర లేదు, మిస్సింగ్ అయిందని చెబుతున్నారు. ఈ విషయం మీద సంబంధిత మెజిస్ట్రేట్‌కు మా న్యాయవాది మెమో పిటీషన్ 10.03.2023న వేసారు. అయినా ఆ ఫైలు ఇంతవరకు దొరకలేదు. ఇందుకు నాంపల్లి 4 ఎ.సి.ఎం.ఎం. కోర్టు సిబ్బందితో పాటు నల్లకుంట సి.ఐ. మొగిలిచెర్ల రవి, చిక్కడపల్లి సి.ఐ. ఎన్.సంజయ్ కుమార్ మాజీ సి.ఐ. శివశంకర్, ఎస్.ఐ. సి.హెచ్.శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి ఎం.ఎల్.ఏ. జి.జైపాల్ యాదవ్, తెలంగాణ మానవ హక్కుల కమీషన్ మాజీ చైర్మన్ జస్టిస్ బి.చంద్రయ్య, కమీషన్ జుడీషియల్ మెంబర్ ఎన్.ఆనందరావు, రిటైర్డ్ హైకోర్టు జడ్జి జస్టిస్ బి.చంద్రకుమార్, కాచిగూడ రిటైర్డ్ ఎ.సి.పి. సుధాకర్, బంజారాహిల్స్ మాజీ ఎస్సై కె.రామిరెడ్డి, ఆంధ్రప్రదేశ్ నందలి ఎ.పి.ఐ.ఐ.సి. చైర్మన్ మెట్టు గోవిందు రెడ్డి, పీలేరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ నీలపు గాయత్రి, హైదరాబాద్ నందు నా ఫ్లాట్‌లో అక్రమంగా ఉంటున్న కె.నరసింహ, ఇతనికి అన్ని విధాలుగా సహకరిస్తూ అర్ధరాత్రి పూట ఫ్లాట్ తాళాలు పగులగొట్టిన మెగా వైన్స్ యజమాని ఎన్.సత్యనారాయణమూర్తిలు సహకరించినట్లుగా అనుమానం ఉంది. ఇందుకు సంబంధించి నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసాను. కావున తమరు ఆ ఫిర్యాదు మీద ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేయుటకు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా మేము వేసిన పిటీషన్ మీద వచ్చే వాయిదా రోజు (17.04.2023) తుది తీర్పు ఇవ్వాలని తమను సవినయంగా అభ్యర్థించడమైనది. మా కో-ఆపరేటివ్ సొసైటీ యొక్క వివరాలు అన్నీ www.masdmacs.com నందు ఉన్నాయి. మొత్తం మీద తెలంగాణ పోలీసులు, ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వాకం వల్ల ఈ కో-ఆపరేటివ్ సొసైటీకి మాకు ఈ ఏడాదిన్నర కాలంలో వంద కోట్ల నష్టం వచ్చింది. ఈ నష్టాన్ని తెలంగాణ ప్రభుత్వం 70 కోట్ల రూపాయల స్థాయిలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 30 కోట్ల రూపాయల స్థాయిలో భరించవలసి ఉంది.

భవదీయ

**(తిప్పినేని రామదాసప్ప నాయుడు)**


చిరునామా :

**టి.రామదాసప్ప నాయుడు**

15ఎ, 3-4-757/ఎ.పి.హెచ్.బి. బిల్డింగ్

బర్కత్‌పుర, హైదరాబాద్ - 500 027.

E-mail : ramadasappanaidu@gmail.com